# పాటకచ్చేరి

శ్రీ యిూడూరి రామచంద్రరావు

"ఇయ్యాల మనగేమ కచ్చేరీలో పాటకచ్చేరీ సేత్తారంటండి. తమర్ని కూంత బేగా ఒచ్చి అక్కడికొక్క వచ్చిన అరంజిమెంట్లు సేయమంచమని పెసిడెంటుగారు సెప్పేరండి! సరికూంత బేగావచ్చి పూను ఎలండి అప్పుడే సేనామందొచ్చిపడ్డారు" అని కంగారుగా నాలుగు ముక్కలుచెప్పి తుర్రుమన్నాడు ప్రశిడెంటుగారి పాలేరు.

గ్రామకచ్చేరి అక్కడకు సుమారు రెండు ఫర్లాంగులుంటుంది. నెమ్మదిగా కబుర్లుచెప్పుకుంటూ మేం అక్కడకు చేరుకునేసరికే అక్కడి ఏర్పాట్లన్నీ అయిపోయాయి మావాడు చేయవలసిందీ, చేయించవలసిందీ కూడా ఏమీ లేకపోడంవల్ల, తను అనుకుంటూన్నట్టుగా, అక్కడి ఏర్పాట్లన్నీ తనే అంత రీతువుగా చేయించానని చెప్పుకోడానికి వీల్లేకపోయింది. అంచేత వాడికొంచెం కించగా లేకపోలేదు,—ఉంటేమట్టుకేంజేస్తాడు సహాయానికందు కోకపోయాక!

"ఏదీ జనానికి సరిపడదు, ఎవరు వేయించారోగాని అపై పున—ప్—బుర్రలేదు" అని మా అబ్బులుగాడు నాతో అంటూండగానే—

"కూర్చోండిబాబూ! కూర్చోండి--యిదుగో! కుర్రోళ్లు! గొడవెట్టారంటే ఇసిరేత్తానవతలకి!! జాగర్త!!!" అని అదమాయిస్తోన్న సూరన్నకాపు క్రమంగామాదగ్గిరకొచ్చి-

"ఏమండీ! ఆల్సంగొచ్చేరేం!— రండి ఆయెదర కూకోబెడతాను. బాగా ఇనపడతాది. నాయెనకాలే ఒచ్చేయండేం!" అంటూ గబగబా తలమీద, మెడమీద చేతులేసి కూర్చున్నవాళ్ళ మధ్యనుంచి దారితీశాడు. మేం కూడా అతని వెనకాలపడి అతను చూపించిన చోట కూర్చున్నాం.

అప్పటి కప్పుడే గద్దెనలంకరించిన గాయక శిరోమణి గొంతుకసవరించుకుని ప్రార్థన ప్రారంభించాడు. ఆ ఆలాపన అంత్తగడచూస్తే, ఫరవాలేదు పాడకొస్తాపించింది. కాని ప్రజలగోల మహాదుర్భరంగాఉంది-జనం ఓమూలమాత్తే ఓమూలగొడవచేస్తూనే వున్నారు. సూరన్నవగైరా పదిమందివాళ్ళ సర్దుతూనే వున్నారు—పాటకుడు పాడుతూనే వున్నాడు— మేం వింటూనే ఉన్నాం.

పాటకుడేదో రెండుమూడు కృతులుపాడి, తర్వాత నాలుగైదు ట్యూను సాంగు లెత్తేసి, పది నిముషాలపాటు రెస్టుతీసుకుని మళ్ళీ ప్రారంభించబోతూంటే, మావాడు ఆగమని సంజ్ఞచేసి దయచేసి "మధురానగరికి...... పాడండి" అన్నాడు

వానితోటి చినపద్దయకాపుకు, తనపక్కన కూర్చున్న ఓగుంటడు పెద్ద తెలివయినవాడలాగ అదీయిదీ పాడమనం—తను అంతరీవిగానూ చుట్టినతలపాగా, తిరుచూర్ణంతో తీరువుగా దిద్దినపంగనామం, ముద్దుగాపెంచిన బొద్దుమీసంతోనూ, చక్కగా మహారాజులిద్దలా, సభామధ్యంలో అంతరీవిగా కూర్చోనీకూడా ఏమీ పాడమనకుండా కూర్చోడం, అంతమందిలోనూ, తనపక్కనున్న కరణం బుల్లోడుకంటె తక్కువవాడై పోయినట్టు భావించుకున్నాడు. భావించుకుని—

"ఎందుకేటండి? మీరుపాడేద్దామనుకున్న దేదో పాడేదురూ! మరిగాకపోతే మంచిదేదన్నా కీర్తనోటిసరండి. అంతేగానెందుకొచ్చింది! కుర్రసేట్టలూ కుర్రపనులున్నూ" అన్నాడు చెయ్యి విసురుతూ.

అదివినగానే వాడికొంచెం కోపంవచ్చింది. చురచురా కాపుకేసి చూస్తున్నాడు. పాటకుడీ గొడవకంతర్ధం తెలీక మావాడి మొగంవంక పద్దయ్యకాపు మొగం

...న్నాడు— ఎవరు చెప్పింది

ఇటూ దిక్కు చూస్తూ నోరు మెదల్చకుండా పాటకుణ్ణిచూస్తే పద్దయ్యకాపుకి వొళ్లడికి ఉడికదుమరీ! ఊరికి పెద్దకాపుల్లో ఒకడయిన ...ర్తన పాడమనడం. వెంటనే ఆఅజ్ఞ నిర్వర్తించ బెల్లంకొట్టిన రాయిలాగా ఆపెద్దమనిషి అటూ దిక్కులు చూడ్డమూను!! పోనీ తనేమన్నా ఆషా...గా అన్నాడా మరోపాట పాడమని—అం మం నూ తనకున్న గౌరవం కాస్తో కూస్తో ఎక్కువవాణ్ణి ...చుకోవాలనేకదా తను ఆరెండుముక్కలు అంట! పైగా ఆనాపాటకచ్చేరీ చేయించడానికి చందాలిచ్చిన చందాదార్లం దరికంటేనో, చాలామందికంటేనో ఎక్కువేఇచ్చాడాయె. అల్లాంటప్పు డా పెద్దమనిషి పాడమన్నది పాడకుండా, అల్లా ఉక్కిరిబిక్కిరవడం ఏమన్నాబాగుందా! ఆమాత్రం గ్రహించుకోవద్దూ!

"పాడవేమయ్యా? పాడమని చెప్పేనుగా! ఊ!!" అని ...మేడు పద్దయకాపు— మధ్యమధ్యన అబ్బాయిగాడి మొహంకేసి చురచురా చూస్తూనూ, ధూకుడుగా తల విసరడంవల్ల పడిపోతూన్న తలపాగా సవిరించుకుంటూను.

పాపం పాటకుడికేమీ తోచక, కీర్తనపాడితేనేగాని తనమర్యాద దక్కేటరసేం కనపడకపోవడంచేత మొదలెట్టబోయేదోకీర్తన. కాని ఎప్పుడూ ఇల్లాంటనుభవాలు ఇదివరలో ఎరగని వాడవడంవల్ల, గొంతుకలో ఒణుకు బయలుదేరి, పాపం! పాడదామనుకున్నా పాడలేక పోయాడు.

ఇంతసేపటినుంచి జరుగుతూన్న గొడవచూస్తే మా వాడికి కష్టంపుట్టుకొచ్చి...డిపోతూంది! నేను చేత్తో ఊరుకోమని సంజ్ఞచేసినా ఊరుకోక పాటకుడితో "...ల్లెండి నాబూ చాలు! పాడమన్న వాళ్ళబుద్ధినిబట్టే అదేవస్తోంది" అని దిగ్గువలేచాడు.

పద్దయకాపు మరింత తొందరమనిషి. సలేమూవాణ్ణి, వాళ్ళకుటుంబాన్నిచూస్తే గిట్టదు. సమయంకోసం ఎన్నాళ్ళ నుంచో చూస్తున్న వాడవడంవల్ల, వాడి పంచ కొంగు పట్టుకొని, ఒక్కలాగులాగుతూ "ఏమని పేల్తున్నావ్! నాబుద్ధినిబట్టే ఆడికి పాట రావడంలేదూ!! నాబుద్ధి నువ్వేరుగుదువేం?" అని ఒక్క చెయ్యబోయాడు.

కాని పద్దయకాపు వదల్తేనా! ఎల్లాగయినా కరణం కొడుకుని పరాభవం చేయాలనుకున్నాడో ఏమో, ఎంత గుంజుకున్నా మావాడు చేతికందక పోవడంవల్ల, తుబుక్కున ఉమ్మేశాడు.

అప్పటిదాకా నోరు పారేస్తున్న మావాడు దాంతోటి ఒళ్ళుతెలీక, ప్రక్కనే చేతికందిన మద్దెలసృతి సవిరించుకునే సుత్తిపుచ్చుకుని, పద్దయకాపు నుదురుమీద ఒక్కటేశాడు.

పాపం! దాంతోటి పద్దయకాపు కాస్త సర్దుకున్నా, ఇతర కాపులు కొంతమందిలేచి, ఢాం, ఢూం, మంటూ మాఅబ్బాయిగాడిమీదకి, వాడితోపాటు అప్పటిదాకా రంకె లేసినందుకు నామీదకీ, నానా బూతుల్లోనూ యుద్ధానికి సిద్ధమయ్యారు. కాని ఇంకా అక్కడకాపుల్లోనే పెద్దమనుషులుండి, తప్పు తమదే అవడంవల్ల "అయిపోయిందేదో అయిపోయింది కూర్చోండ్రా" అని వాళ్ళను సర్దేశారు.

ఇంటిముఖం పడుతూనే అన్నాను "మొత్తానికి కాపు కీర్తన పాడనిచ్చావుకాదురా" అని.

"పాడించకేం? చక్కగా గుండుకు సుత్తితో రాము కీర్తన పాడించానుగా" అని పక్కుననవ్వి ఒక్కటేశాడు నావీపుమీద మాఅబ్బాయి.

---

ఉపాధ్యాయుడు: వరే సూరీ! అర్ధణాకు కాన్లెన్నిరా?
సూరి. ముప్పైఆరు సార్!
ఉపా: ...ట్లా!
సూరి: అర్ధణా కాను ముప్పైరెండు అణాకు కాన్లు నాలుగు. మొత్తం ముప్పైఆరు

—యం. రాం నార్నాయ.

రామయ్య: మీ పిల్లవాణ్ణి బళ్లో పడేశారా?
రంగయ్య: పిల్లవాణ్ణిపడేస్తే కాళ్లుచేతులు విరుగవు?

—యస్. కనకరత్నం.